తనిఖీ చేస్తున్న డీఎస్పీ రఘుచందర్

అంకితభావంతో విధులను నిర్వర్తించాలి

వెల్గటూర్, నవంబర్ 11 : అంకిత భావంతో పోలీసులు పని చేయాలని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ సూచించారు. సోమవారం వెల్గటూర్ పోలీస్స్టేషన్‌లోని స్టేషన్ రికార్డ్స్, ఫైల్స్, ఇతర రికార్డ్స్ పరిశీలించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్య లుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ధర్మపురి సీఐ రామ్ నర్సింహా రెడ్డి, వెల్గటూర్ ఎస్సై ఆర్ ఉమా సాగర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కండ్లపల్లిలో పోలీస్ కళాజాత

అవగాహన కల్పించస్తున్న ఎస్ఐ కుమార స్వామి

సారంగాపూర్, నవంబర్ 11: బీర్ పూర్ మండలంలోని కండ్లపల్లి గ్రామంలో సోమవారం రాత్రి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు .. పోలీస్ కళా జాత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కుమార స్వామి ప్రజలకు మూఢ నమ్మకాలు, పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల రూరల్, నవంబర్ 11 : రాయికల్ మండలంలోని ఇటిక్యాల గ్రామానికి చెందిన సీహెచ్ విజయలక్ష్మికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60వేలు చెక్కును భర్త రఘునాథ్‌కు సోమవారం ఎమ్మెల్యే క్వాటర్‌లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు. నాయకులు రవీందర్ రావు, మర్రిపెల్లి శ్రీనివాస్ గౌడ్, స్వామి రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేత్రవ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-325693

NAME CHANGE

★I, Ramaswami Lakshman S/o Lakshman, R/o. Chinthakunta, Mdl. Kothapally, I have changed my Name As Kalakuntla Ramaswami S/o. Laxman. for all purposes. Cell: 79953 04168.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

గోదావరికి హారతినిస్తున్న పండితులు, భక్తులు

వైభవంగా గోదాదేవికి హారతి

- ప్రత్యేక పూజలు చేసిన పండితులు
- పెద్దసంఖ్యలో దర్శించుకున్న భక్తులు

ధర్మపురి, నవంబర్11 : ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి వారిని సోమవారం భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. కార్తీక సోమ వారం కాగా, పండితులు గోదావరి మాతకు హారతి పట్టారు. అనంతరం నదిలో కార్తీక దీపాలను వదిలారు. రామిలింగేశ్వరాలయం లో పండితులు ప్రత్యేక పూజలు చేశారు. పండితులు రమేశ్‌శర్మ, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు శ్రీనివాసాచార్యులు, శారదామహిళా మండలి సభ్యులు, వాసవీ మహిళా మండలి సభ్యులు, తిరుమల సేవాగ్రూప్ సభ్యులు న్నారు. అలాగే ధర్మప్రచారంలో భాగంగా ఆలయ ప్రాంగణంలోని శేషప్ప కళావేదికపై ధర్మపురికి చెందిన శృంగేరి ఆస్థాన పండితులు డా. బాచంపల్లి సంతోష్‌శాస్త్రితో కార్తీక మాసం పై నిర్వహించిన పురాణ ప్రవచనం భక్తులను ఆకట్టుకున్నది. ఈవో శ్రీనివాస్ సంతోషిశాస్త్రిని ఘనంగా సన్మానించారు. లక్ష్మీనర్సింహ స్వామి ఆలయానికి సోమవారం వివిధ ఆర్జిత సేవల ద్వారా రూ. 6,13,604 ఆదాయం సమకూరినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు.

కూతురు అంత్యక్రియలకు నోచుకోని తండ్రి

- ఓ కేసులో జగ్దల్‌పూర్ జైలుకు..
- బెయిల్ పిటిషన్‌ను నిరాకరించిన ఎన్ఐఏ కోర్టు

బెయిల్ పిటిషన్ వేసిన మృతిరాలి తల్లి, పొరహక్కుల నాయకులు

సారంగాపూర్, నవంబర్ 11 : ఓ కేసులో జైలుకు వెళ్లిన వ్యక్తి కన్న కూతురు అంత్యక్రియలకు కూడా నోచుకోలేక పోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా సారంగంపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం కూతురు పోగుల లత (23) అనుమాస్పద స్థితిలో నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలం రేవోజీపేటలో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, పోగుల లత తండ్రి రాజేశం ఓ కేసులో చత్తీస్‌ఘడ్ రాష్ట్ర పోలీసులు తీసుకెళ్లగా ప్రస్తుతం జగ్దల్‌పూర్ జైలులో ఉన్నాడు. కాగా, కూతురిని కడసారి చూసేందుకు లత మృతదేహాన్ని రేచపల్లిలోనే ఫ్రీజర్‌లో భద్రపర్చారు. జైలులో ఉన్న రాజేశం విడుదల కోసం మృతురాలి తల్లి మల్లీశ్వరి, పొరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధవ కుమార స్వామి, తెలంగాణ జనజాగృతి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి సోమవారం జగ్దల్‌పూర్ కోర్టుకు వెళ్లి బెయిల్ పిటిషన్ వేశారు. అయితే, అక్కడి ఎన్ఐఏ కోర్టు బెయిల్ మంజూరీ చేయలేదు. దీంతో మంగళవారం లత అంత్యక్రియలు జరిపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా, లత మృతి కేసు విషయంలో పలు అనుమానాలు ఉండడంతో రీ పోస్ట్ మార్టంకు అనుకూలంగా ఉండేందుకు మృతదేహాన్ని ఖననం చేయనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సదాశయ ఫౌండేషన్‌కు ఆదర్శ దంపతుల అంగీకారం..

గొల్లపల్లి, అక్టోబర్ 11: మరనానంతరం తమ దేహాన్ని వైద్య కళాశాల విద్యార్థులకు వారి ప్రయోగాల కోసం ఉపయోగించుకోవడానికి ముందుకు వచ్చారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రానికి చెందిన యువ జంట కుంబారికరి అరుణ్‌కుమార్–రాజ్యలక్ష్మి దంపతులు ఆదర్శంగా నిలిచారు. గొల్లపల్లిలో పలు సేవా కార్యక్రమాలు చేసే వీరు గొల్లపల్లి లయన్ క్లబ్‌లో సభ్యులుగా సేవలందిస్తున్నారు. అరుణ్ కుమార్ పుట్టిన రోజు 11 నవంబర్ సందర్భంగా సోమవారం పెద్దపల్లి జిల్లా 8లైన్ కాలనీలోని సదాశయ ఫౌడేషన్‌కు మరణానంతరం వారి దేహాలను దానం చేస్తున్నట్లు అరుణ్ భార్య రాజ్యలక్ష్మితో కలిసి ప్రకటించి అగీకారం చేసుకోవడం అందరిని ఆచ్చర్య పరిచింది. ఈ దంపతుల నిర్ణయాన్ని సదాశయ ఫౌడేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావన్ కుమార్, జాతీయ కార్యదర్శి లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేశ్, ప్రచార కార్యదర్శి వాసు, పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ అభినందించారు. ఫౌడేషన్ వారు అభినందన పత్రం అందించి సన్మానించారు.

ప్రభుత్వ దవాఖానలను సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి

చెక్కును అందజేస్తున్న జీవన్ రెడ్డి

జగిత్యాల, నవంబర్ 11 : ఆరోగ్యశ్రీ సేవలను పొందండం ప్రజలు హక్కుగా భావించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో సోమవారం రాయికల్ మండలం 102 మందికి రూ. 48.21లక్షలు చెక్కులు, సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు చెందిన 104 మందికి రూ. 57.18 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మూడు మండలాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మసర్ది రమేశ్, జితేందర్ యాదవ్, కొండ్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి, ఎన్నం మధుకర్ రెడ్డి, పాల్గొన్నారు.

బాధితకుటుంబాన్ని పరామర్శ..

సారంగాపూర్, నవంబర్ 11: మండలంలోని రేచపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం కూతురు పోగుల లత (23) అనుమాస్పద స్థితిలో నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ మండలంలోని రేవోజీపేటలో మృతి చెందిన విషయం తెల్సిందే. కాగా, సోమవారం మండలంలోని రేచపల్లిలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మృత దేహాన్ని పరిశీలించి, వివరాలు తెసుకొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే పలువురు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, సానుభూతి వ్యక్తం చేశారు.

నిర్ణీత వేళల్లోనే స్టాంపు పేపర్ల అమ్మకాలు

మెట్‌పల్లి, నవంబర్11 : రిజిస్ట్రేషన్ స్టాంపు పేపర్లు ఇక నిర్ణీత వేళలు, పనిదినాల్లో మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం ప్రకటిత సెలవు దినాలతో పాటు రెండో శనివారం, ఆదివారం విక్రయించరాదు, అదే విధంగా పనిదినాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం మాత్రమే స్టాంపు పేపర్లను విక్రయించాలని స్టాంప్ వెండర్లను కరీంనగర్ ఉమ్మడి జిల్లా రిజిస్ట్రార్ మౌఖికంగా ఆదేశించినట్లు తెలిసింది. సోమవారం నిర్వహించిన స్టాంపు వెండర్ల సమావేశంలో రిజిస్ట్రేషన్ స్టాంపు పేపర్ల విక్రయాలపై వెండర్లకు అవగాహన కల్పించినట్లు సమాచారం. ఈ నెల 12 నుంచి స్టాంప్ పేపర్ల విక్రయాలు కొత్త నిబంధనల కొనసాగనున్నాయి. నిబంధనలు విస్మరిస్తే శాఖా పరమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిసింది.

రైతులకు అవగాహన

రాయికల్, నవంబర్ 11 : మండలంలోని అయోధ్య గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పోలంబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ ఏఈ నవీన్ రైతులకు ప్రమాదాల నివారణపై సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు రైతులకు విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను వివరణాత్మకంగా వివరించారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్లు, విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ఓటరు నమోదులో 159 దరఖాస్తులు

కథలాపూర్, నవంబర్ 11: కథలాపూర్ మండలంలోని గ్రామాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించగా..159 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ వినోద్ సోమవారం తెలిపారు. ఈ మేరకు బీఎల్వోలకు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అబూల్ కలాం జీవితం ఆదర్శనీయం

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, నవంబర్ 11: మౌలానా అబూల్ కలామ్ జీవితం ఆదర్శనీయమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కొనియాడారు. సోమవారం జిల్లా కేంద్రం విద్యానగర్‌లోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో మౌలానా అబూల్ కలామ్ ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైనార్టీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ అడువాల జ్యోతి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి చిత్రు నాయక్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు బీలత, కూసరి అఅనీల్, బొడ్ల జగదీష్, కమల్, రాంకుమార్, మైనార్టీ వెల్ఫేర్ సూపరింటెండెంట్ మహమూద్ అలీ అఫ్సర్, రాజేందర్, ప్రిన్సిపాల్ మహేందర్, నాయకులు ప్రబాత్ సింగ్ ఠాగూర్, వంశీ, రామకృష్ణ, తిరుపతి, మహేశ్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల, నవంబర్ 11 : కలెక్టరేట్‌లో జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బీఎస్ లత, డీఎండబ్ల్యూ, బీసీడబ్ల్యూవో అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, నవంబర్ 11: జగిత్యాలలోని బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా జీవిత చరిత్రపై విద్యార్థులకు ఉపన్యాస పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ అధికారి తిరుపతి రెడ్డి, అధ్యాపకులు తిరుపతి, సునిత, సుమేరా, మాజిద్, సాజిద్, లతీప్, నాజియాసుల్తానా, ఇఫ్తికర్, జగన్, శిల్ప, శ్రీలత, మాధవి, స్వరూప, గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సుస్థిరాభివృద్ధి

జగిత్యాల, నవంబర్ 11 : జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. జగిత్యాల పురపాలక సంఘం కమిషనర్ చిరంజీవి మాట్లాడుతూ మౌలానా అబూల్ కలామ్ ఆజాద్ పుట్టిన రోజు సందర్భంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటారన్నారు. ప్రతి విద్యార్థి ఎంతో కృషి చేయాలని చక్కగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలు అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ శ్రీనివాస్, అసోసియేషన్ ప్రొఫెసర్ ఎన్ సీసీ అధికారి లెఫ్టినెంట్ పీ రాజు, డాక్టర్ సాయి మధుకర్, గోవర్ధన్, గ్రంథాలయాధికారి కే సురేందర్, ఎన్ఎస్ఎస్ అధికారి కే శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, నవంబర్ 11 : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మౌలానా అబూల్ కలాం జయంతిని నిర్వహించారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేణు, అధ్యాపకులు తిరుపతి, జైపాల్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, బాలకృష్ణారెడ్డి ఉన్నారు.

జగిత్యాల : నివాళులర్పిస్తున్న అధికారులు

కోరుట్ల, నవంబర్ 11 : పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలల్లో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపల్స్ ముత్యం, గౌసూర్ రహ్మన్, వైస్ ప్రిన్సిపల్ సాందీప్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు రాజకుమార్, గంగా ప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సుఖప్రదాదేవి, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, శ్రీనివాస్, ప్రశాంత్, సుబ్రహ్మణ్యం, వంశీకృష్ణ, రాజు, శ్రీనివాస్, శిరీష్, సాయి కృష్ణ, లక్ష్మణ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి, నవంబర్ 11 : పట్టణంలోని నంది చౌక్‌లో మైనార్టీల ఆధ్వర్యంలో అబూల్ కలాం జయంతి వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ సత్తెమ్మ, ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షుడు జహింగీర్, కోఆప్షన్ మాజీ సభ్యులు ఆసిఫ్, వఖ్ఫ్ బోర్డు సభ్యులు షబ్బీర్, ఏఎంసీ డైరెక్టర్ రఫీయొద్దీన్, నాయకులు ఇక్రామ్ తదితరులున్నారు.

రైతు పాదయాత్రను విజయవంతం చేయాలి

జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్

కోరుట్ల రూరల్, నవంబర్ 11 : రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోరు ట్ల పట్టణం నుంచి జగిత్యాల కలెక్టరేట్ వరకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చేపట్టే రైతు పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు రైతులు పాదయాత్రలో పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొననున్న 2 వేల మంది రైతులు

కోరుట్ల, నవంబర్ 11: రైతాంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చేపట్టిన రైతు పాదయాత్ర కోరుట్ల ఎమ్మెల్యే క్యాంపు నుంచి మంగళవారం ప్రారంభం కానుంది. ఈ పాదయాత్రను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ శ్రేణులు సోమవారం తెలిపారు. పార్టీలకు అతీతంగా రైతులు, యువకులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొనాలి

కొడిమ్యాల, నవంబర్ 11 : రైతాంగ సమస్యల పరిష్కారానికి నేడు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరుట్ల నుంచి జగిత్యాల కలెక్టరేట్ వరకు చేస్తున్న పాదయాత్రలో కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్ కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని రైతు సమస్యల పరిష్కారానికి చేస్తున్న పాదయాత్రలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సామాజిక బహిష్కరణపై అడిషనల్ కలెక్టర్‌కు వినతి

జగిత్యాల రూరల్/కథలాపూర్, నవంబర్ 11 : కథలాపూర్ మండలం దూలూర్ గ్రామంలో వీడీసీ సభ్యులు తమను సామాజిక బహిష్కరణ చేశారని, ఆ గ్రామ యాదవ సంఘం సభ్యులు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బీఎస్ లతకు వినతిపత్రం ఇచ్చారు. గ్రామంలో గొర్రెలను మేపితే రూ. 5 వేలు జరిమానా విధిస్తామని మైకుల ద్వారా ప్రచారం చేశారన్నారు. తమను సామాజిక బహిష్కరణ చేసి, వేధింపులకు గురిచేస్తున్న వీడీసీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన వారిలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్‌యాదవ్, జీకే ఎన్ఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు గనవేని మల్లేశ్ ఉన్నారు.

కొనసాగుతున్న కుటుంబ సమగ్ర సర్వే

కోరుట్ల రూరల్, నవంబర్ 11 : మండలంలోని అన్ని గ్రామాల్లో కుటుంబ సమగ్ర సర్వే సోమవారం కొనసాగుతుంది. పైడిమడుగు, మాదాపూర్ గ్రామాల్లో చేపడుతున్న ఇంటింటా కుటుంబ సమగ్ర సర్వేను జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్‌రెడ్డి, ఎంపీడీవో వొదెల రామకృష్ణతో కలిసి పరిశీలించి, సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సిబ్బందికి పలు సూచనలిచ్చారు.

సర్వేను పరిశీలిస్తున్న నాగమణి

మేడిపల్లి ఎంఈవోగా ఆకుల లక్ష్మీనర్సయ్య

మేడిపల్లి, నవంబర్ 11 : మండల ఎంఈవోగా ఆకుల లక్ష్మీనర్సయ్య నియమితులయ్యారు. కాగా, సోమవారం మేడిపల్లి మండల ఎంఈవోగా ఆయన బాధ్యతలు తీసుకున్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు, సిబ్బంది లక్ష్మీనర్సయ్యను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈవో గంగుల నరేశం, ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు పూర్ణచందర్, ఎంఆర్ సీలు చంద్రశేఖర్, రమేశ్, రాధ (అర్చన) తదితరులు పాల్గొన్నారు

ఎంఈవోగా బాధ్యతలు తీసుకున్న లక్ష్మీనర్సయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు,

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

జగిత్యాల, నవంబర్ 11 : కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట్‌లో, జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామాల్లో పాటు చలిగల్ ఏఎంసీ మార్కెటింగ్ సెంటర్‌ను సోమవారం పరిశీలించారు. ధాన్యం ఎంత మొత్తంలో వస్తోంది ఆరా తీశారు. ధాన్యాన్ని కొనుగోళ్లలో వేగం పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఎమ్మార్వో, డీఆర్డీవో, రఘు వరుణ్ పాల్గొన్నారు.

సెలవు దినాల్లో కూడా సర్వేలో పాల్గొనాలి

జగిత్యాల, నవంబర్ 11 : సెలవు దినాల్లో కూడా సమగ్ర సర్వేల్లో అధికారులు పాల్గొనాలని జిల్లా కలెక్టర్ బీ సత్య ప్రసాద్ సూచించారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి అధికారులతో సమగ్ర కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోజు వారి 15 నుంచి 20 వరకు ప్రశ్నాపత్రాలను వివరాలు నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు మధుసూదన్, జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, డిఇఓ జగన్మోహన్ రెడ్డి, డీఆర్డీవో రఘువరన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఫిషరీస్ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

తనిఖీ చేసిన జిల్లా ఇంటర్ నోడల్ అధికారి



వివరరాలు తెలుసుకుంటున్న జిల్లా ఇంటర్ నోడల్ అధికారి

జగిత్యాల రూరల్, నవంబర్ 11: జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్, రాయికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫిషరీస్ కోర్సులో చదువుతున్న విద్యార్థులు హస్నాబాద్‌లో ఉన్న ఫిష్ ఫారంను ట్రైనింగ్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు. సోమవారం జిల్లా ఇంటర్ నోడల్ అధికారి వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేసి, వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమరంలో ప్రిన్సిపాల్ దాసరి నాగభూషనం, లెక్చరర్లు మనోహర్ రెడ్డి, గంగారెడ్డి, రాజు, శ్రీనివాస్, నరేంధర్, ఫిషరీస్ లెక్చరర్లు తదితరులు పాల్గొన్నారు.

పేద యువతి పెళ్లికి చేయూత

యువతికి సాయం అందజేస్తున్న సేవా సమితి సభ్యులు

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 11 : చిన్నాపూర్ గ్రామానికి చెందిన పేదింటి గోనె రాజయ్య కూతురు నవిత వివాహానికి మన సత్యసాయి సంస్థ చేయూతని చ్చారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో తక్షణమే స్పందించి కటకం శ్రీనాథ్–రజనీప్రియల ఆర్థిక సహకారంతో అమ్మాయి వివాహానికి రూ.14 వేల బంగారు మంగళసూత్రం, మట్టెలు, చీర, అలాగే 25 కిలోల బియ్యంను అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, గుండ రాజశేఖర్, సామ సునీల్, తొడుపునూరి శ్రీనివాస్, పూటూరి భాస్కర్, కోటగిరి శ్రవణ్, భోనగిరి రామనారాయణ, కటకం యశ్వంత్, మహిళా సభ్యులు శ్రీలత, వీణ, అర్చన, విజయ, పద్మ, వసంత, సరిత, రజిత, గంగ, రమ, ప్రణీత, హారిక పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయం

కొడిమ్యాల, నవంబర్ 11 : మత్స్యకారుల సంక్షేమమే ధ్యేయమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని కొండాపూర్ గ్రామ మైసమ్మ చెరువులో ప్రభుత్వం అందిస్తున్న చేప పిల్లలను వదిలారు, నమిలకొండ గ్రామంలో సెర్ప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి విజయభారతి, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, సింగిల్ విండో చైర్మన్ రాజనర్సింగరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్‌రెడ్డి, నాయకులు చిలువేరి నారాయణగౌడ్, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, గడ్డం చంద్రమోహన్‌రెడ్డి, సురుగు శ్రీనివాస్, గంగరాజు, రాజు, మల్లే